క్లుప్తంగా

నూతన జీపీలతో అభివృద్ధి



ఖానాపురం : గిరిజన తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని కొడ్తిమాటుతండాలో రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాలన్నీ పంచాయతీలుగా ఏర్పాటు కావడంతో ప్రభుత్వ పథకాలు స్థానికులకు మరింత చేరువయ్యాయన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బూట్ల అందజేత



గీసుకొండ : మండలంలోని మనుగొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరియపురం సర్పంచ్, నిర్మల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అల్లం బాలిరెడ్డి సొంత ఖర్చుతో బూట్లు, సాక్స్‌లను బుధవారం అందజేశారు. పేద విద్యార్థుల కోసం ఇంకా ఏమైనా సాయం అవసరం ఉంటే చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాలిరెడ్డిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. హెచ్‌ఎం ప్రసాద్, మందపల్లి హెచ్‌ఎం రాంమూర్తి, ఎస్‌ఎంసీ చైర్మన్ నమిండ్ల రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియామకం

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడిగా బేతి భరత్‌ను నియమిస్తూ ఎన్‌ఎస్‌ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భరత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. చిట్యాల తిరుపతిరెడ్డి, బయ్యారపు అఖిల్,శివారెడ్డి, వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, కత్తి కిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



నర్సంపేట : బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకుడు ఈర్ల రవి, గండు మహేష్ బుధవారం మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ మామిండ్ల రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు బేతి భరత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

గీసుకొండ : మండలంలోని మచ్చాపూర్‌లో మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ.పది వేల సాయం అందించారు. ఉపసర్పంచ్ అప్పని కరుణాకర్, కత్తి రాంప్రసాద్, రవికుమార్, గడ్డం నర్సింగం, రాజు, సునీల్, గణేశ్, మహేశ్, ధన్‌రాజు, క్రాంతి, అనిల్, సుమన్ పాల్గొన్నారు.

రాజకీయంగా రాణించాలి

చెన్నారావుపేట : ముదిరాజ్‌లు రాజకీయంగా రాణించాలని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముదిరాజ్ జాతిలో రెండో తరం నాయకులు లేకపోవడం బాధాకరమన్నారు. ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా చదువులో రాణిస్తూ రాజకీయంగా రాణించాలని కోరారు. ముదిరాజ్‌లకు ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని లేనిచో హక్కుల సాధన కోసం ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

కలెక్టర్ స్పందించాలి

చెన్నారావుపేట : దళితబంధు, బీసీ కుల వృత్తుల రుణాల ఎంపికలో జరుగుతున్న అవకతవకలపై కలెక్టర్ స్పందించాలని నియోజకవర్గ నాయకుడు తొగరు చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బీసీ కులవృత్తుల వారికి, దళిత బంధు ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ దీక్షలో మంద శంకర్, సముద్రాల భిక్షపతి, వంగపండ్ల రాజు, నూనె స్వామి, రాధారపు వీరస్వామి, ఇండ్ల సునీల్, ఎండీ ఆసీఫ్, ఎండీ సుభాన్, ఆకులపల్లి అజయ్, వీరన్న, శరత్ ఉన్నారు.

నెక్కొండ: విజయసంకేతం చూపుతున్న విద్యార్థులు



సంగెం: చంద్రయాన్-3ను వీక్షిస్తున్న విద్యార్థులు



చెన్నారావుపేట: సంబురాల్లో విద్యార్థులు



‘చంద్రయాన్-3’ సంబురాలు

చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడంతో బుధవారం జిల్లావ్యాప్తంగా యువకులు, విద్యావంతులు జాతీయ జెండాను చేతబూని, బాణసంచా పేల్చి దేశభక్తిని చాటారు. జాబిల్లి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ సేఫ్‌గా దిగడాన్ని మండలంలోని విద్యార్థులు, ప్రజలు టీవీల్లో వీక్షించి జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు వీక్షించి తరించారు.

– సాక్షి నెట్‌వర్క్



దుగ్గొండి: జయహో ఇస్రో అంటూ నినదిస్తున్న నాచినపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు



వర్ధన్నపేట: నినాదాలు చేస్తున్న యువకులు



నెక్కొండ: విద్యోదయ హైస్కూల్‌లో..



ఖానాపురం: వీక్షిస్తున్న విద్యార్థులు

విద్యార్థులు చదువులో రాణించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రవీందర్

● వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

నర్సంపేట రూరల్ : విద్యార్థులు ఎంచుకున్న రంగాల్లో రాణించాలని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ సూచించారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారు బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీపీ హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. నర్సంపేట ఏసీపీ తిరుమల్, బిట్స్ కళాశాల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరరీ డాక్టర్ వనజ, సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, ప్రాంగణ నియామక అధికారి విక్రంరెడ్డి, రంజిత్, ఏఓ సురేష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నరేష్

విద్యార్థులకు అవగాహన

చెన్నారావుపేట : విద్యార్థులు లక్ష్య సాధనలో నిరంతరం శ్రమించాలని ఇన్‌ఫాక్ట్ ఫౌండేషన్ మోటివేషనల్ స్పీకర్ కటకం నరేష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ హైస్కూల్లో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం గౌడుగు శ్రీనివాస్ అధ్యక్షతన వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి నుంచి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారావు, సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, మాధవి, రవికుమార్, ఆకుల ఉదయ్‌కుమార్, మమత పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు



నర్సంపేట : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మొగిలిచర్ల సందీప్, బొట్ల నరేష్, గుర్రం అజయ్, మార్త నాగరాజు, రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలో ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ గురుకుల పాఠశాల, జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ విద్యారంగ సమస్యల పరిష్కారానికి తవనంతు కృషి చేస్తానని అన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

రాయపర్తి : అమెరికా నుంచి సేవ చేసేందుకే మీ దగ్గరికి వచ్చానని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పాలకుర్తి కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. కిష్టాపురం క్రాస్‌లోని మయూరి గార్డెన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. పాలకుర్తిలో అభివృద్ధి ఏమీ జరగలేదన్నారు. తనకు రాజకీయాలు చేసి సంపాదించాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే వచ్చే నెల జీతం నియోజకవర్గ అభివృద్ధికే ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు. తిర్మలాయపల్లి, కొండాపురం గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఎనగందుల మురళితోపాటు పలు గ్రామాల కార్యకర్తలు ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్, ఊగ మునిత, కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

చర్య తీసుకోవాలి

నర్సంపేట : స్వచ్ఛ సర్వేక్షన్‌పై అత్యుత్సాం ప్రదర్శిస్తున్న నర్సంపేట మున్సిపల్ కమిషనర్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ డిమాండ్ చేశారు. కమిషనర్ సిటిజన్ ఫీడ్ బ్యాక్‌ను మసిబూసి మారేడు కాయ చేస్తూ నర్సంపేట పట్టణం పరిశుభ్రతలో అద్దంలా మెరుస్తోందని చూపే ప్రయత్నం చేస్తున్నాడని సాంబయ్యగౌడ్ ఆరోపించారు. ఈ మేరకు ఆర్పీలు, సీఎల్‌ఆర్పీలు చేస్తున్న సిటిజన్ ఫీడ్ బ్యాక్‌పై బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో పట్టణ అభివృద్ధి కోసం రావాల్సిన నిధులకు మోకాలడ్డుతూ ఉత్తమ అవార్డు కోసం పాకులాడుతున్నాడని ఆయన అన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



నెక్కొండ: పోలీసుల అదుపులో నాయకులు





ఖానాపురం: అరెస్ట్ అయిన బీజేపీ నాయకులు చెన్నారావుపేటలో..



నల్లబెల్లి: రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

నెక్కొండ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి తరలి వెళ్తున్న స్థానిక బీజేపీ నాయకులను బుధవారం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో అరెస్టు చేశామని ఎస్సై జానీపాషా తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నాయకులు అంబాల రాంగోపాల్, దామరచర్ల రామారావు, మడాడి రంగారావు, నాయిని అశోక్, సుబ్బారావు, యాకూబ్‌పాషా ఉన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి బీజేపీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు ముట్టడికి వెళ్లనీయకుండా ఎస్సై మాధవ్ ఆధ్వర్యంలో పోలీసులు పలువురు బీజేపీ నాయకులను బుధవారం అదుపులోకి తీసుకోని వదిలేశారు. అనంతరం బీజేపీ నాయకులు రాజు, మధులు మాట్లాడుతూ బీజేపీ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికమన్నారు. కనకదుర్గ, మల్లారెడ్డి, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి వెళ్లకుండా బీజేపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై వారిని విడుదల చేశారు.


బీజేపీ నాయకుల రాస్తారోకో

నల్లబెల్లి : నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి బీజేపీ నాయకులు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ మండల కేంద్రంలో బుధవారం నాయకులు రాస్తారోకో చేపట్టారు. బొట్ల పవన్ రమేష్, కుమారస్వామి, మల్లారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

పత్తి పంటసాగుపై అవగాహన

పర్వతగిరి : పత్తి పంటలో పురుగుల ఉధృతిని తగ్గించుకోవడానికి రైతులు చర్యలు చేపట్టాలని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ సంస్థ మేనేజర్ వర్షిని అన్నారు. ఈ మేరకు మండలంలోని ఏకేతండాలో ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పత్తి పంట సాగుపై అవగాహన కల్పించారు. నిషేధించిన మోనోక్రోటోఫాస్ పురుగుల మందును వాడకూడదన్నారు. శ్రీధర్, సుజాత, వెంకన్న, శ్రీనివాస్, మౌనిక, వెంకటలక్ష్మి, కోమల పాల్గొన్నారు.

శ్రీలేఖకు ఎంబీబీఎస్ సీటు



సంగెం : మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన తీగారపు శ్రీలత–సుధాకర్ దంపతుల కూతురు శ్రీలేఖ బుధవారం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు పొందింది. కాగా పలువురు ఆమెను అభినందించారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి



నర్సంపేట రూరల్ : ఎన్నికల హామీలను నెరవేర్చాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహారాములు, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపుమేరకు బీజేపీ, బీజేవైఎం నాయకులు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి చేపట్టారు. క్యాంపు కార్యాలయంలో ఉన్న బీఆర్‌ఎస్ నాయకులు.. బీజేపీ నాయకులు పరస్పర దాడులు చేసుకున్నారు. నర్సంపేట ఏసీపీ తిరుమల్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు చేపట్టారు. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఎదుట బీజేపీ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ బీఆర్‌ఎస్ నెరవేర్చలేదని మండిపడ్డారు.

బీఆర్‌ఎస్ నాయకులపై చర్య తీసుకోవాలి

నర్సంపేట : బీజేపీ నాయకులపై దాడికి పాల్పడిన బీఆర్‌ఎస్ నాయకులపై తక్షణమే చర్య తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాంతియుతంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపడితే ధర్నాను అడ్డుకుని తమ కార్యకర్తలపై దాడులకు పాల్పడడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపిన కార్యకర్తలను అడ్డుకొని దాడులు చేసి అరెస్టు చేయడం సరికాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాలరాయడం మంచిది కాదన్నారు. నిరుద్యోగ భృతి, సకాలంలో ఉద్యోగ నోటిఫికేషన్లు, డబుల్ బెడ్రూం ఇళ్లు వంటి ఎన్నో హామీలు ఇచ్చిన ప్రభుత్వం ఏ ఒక్కటీ నెరవేర్చలేదని తెలిపారు. ఇచ్చిన హామీలు ఏమయ్యాయని బీజేవైఎం, బీజేపీ కార్యకర్తలు ప్రశ్నిస్తే బీఆర్‌ఎస్ గూండాలు దాడి చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటు కో కన్వీనర్ జాటోత్ సంతోష్‌నాయక్, నాయకులు వడ్డేపల్లి నర్సింహరాములు, రేసు శ్రీనివాస్, బాల్నె జగన్, చిలువేరు రజనిభారతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

బీఎల్‌ఓ విధులు అప్పగించొద్దు



వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఖానాపురం : అంగన్‌వాడీ టీచర్లకు బీఎల్‌ఓ విధులు అప్పగించొద్దని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాధ్యులు రాణి, సునీత కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంగన్‌వాడీ పనివేళలు ఉంటున్నాయన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో ఆన్‌లైన్ సేవలు ఉంటాయని, తద్వారా అంగన్‌వాడీలు బీఎల్‌ఓ విధులు చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హైమావతి, జ్వలిత, పద్మ, సుజాత, మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపునకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ నాయక్

పర్వతగిరి : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు గ్రామాల వారిగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించామన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్‌ఎస్ పార్టీని ఓడించే విధంగా గ్రామ గ్రామాన పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ప్రచారం చేయాలని కోరారు. నిధులు, నియామకాలతో ఏర్పడ్డ తెలంగాణ దొరల గడికే పరిమితమైందన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మ రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్ రావు, నాయకులు బొజ్జ నాయక్, దేవా, బూత్ కన్వీనర్ శంకర్, మండల యూత్ నాయకుడు సంతోష్ పాల్గొన్నారు.

పరామర్శ

నర్సంపేట : ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి సతీమణి పద్మ దశదిన కర్మ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై చిత్ర పటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్లస్టర్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ దుపాకి సంతోష్ తండ్రి భిక్షపతి అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి బుధవారం పరామర్శించారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : వర్ధన్నపేట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మాశెట్టి సోమయ్య సతీమణి హైమావతి(64) గుండె పోటుతో మంగళవారం మృతి చెందారు. కాగా బాధిత కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించారు. అలాగే బీఆర్‌ఎస్ నాయకుడు గుజ్జ దయాకర్ తల్లి దశదిన కర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు, బీజేపీ సీనియర్ నాయకుడు ఈగ మల్లేశం వేర్వేరుగా హైమావతి మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

సంగెం : మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు మామిడాల హరిభూషణ్ సతీమణి, అంగన్‌వాడీ టీచర్ సుశీల అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ బుధవారం సుశీల మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరిభూషణ్ స్మారక స్థూపం నిర్మించడంతో మంద కృష్ణ క్రియాశీలక పాత్ర పోషించినట్లు స్థానికులు గుర్తు చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచి-1 (కోడ్-05172), రెండవ అంతస్తు, టీఎస్‌ఆర్‌టీసి కంప్యూటర్ ఎమినిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్ - 500095, తెలంగాణ రాష్ట్రం. ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

APPENDIX - IV A [See proviso to Rule 8(6)]

ఇ.-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

[illegible] ... తేది.05.03.2023 నాటికి రూ.5,07,09,054/- ... + తేది.06-03-2023 నుండి ... తేది.29-09-2023 న "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై విక్రయించబడును.

స్థిరాస్తుల వివరములు, రిజర్వు ధర, ధరావత్తు, బిడ్ పెంపుదల మరియు వేలం తేది & సమయం వివరాలు దిగువ తెలుపబడినవి

ఆస్తి నెం.1 – ఐడి -SBIN72204930451 : [illegible]

రిజర్వు ధర: రూ.1,66,00,000/- ధరావత్తు: రూ.16,60,000/- బిడ్ పెంపుదల: రూ.25,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం: 29-09-2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 03.00 గం॥ల వరకు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోమైటిక్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ఆస్తి నెం.2 – ఐడి -SBIN72204930500 : [illegible]

రిజర్వు ధర: రూ.48,00,000/- ధరావత్తు: రూ.4,80,000/- బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం: 29-09-2023, ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోమైటిక్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం : తేది.10.08.2023 నుండి 25.09.2023 వరకు, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

1. [illegible] ... 94402 01771, 73888 23173 ... https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp ... +91-033-40645207, 40609118, 40645316, 22831002, 22891401, 22891006, 22901004, 22895064, ఇ-మెయిల్ ఐడి: helpdesk@mstcindia.co.in ... 2. ... DRT-1, హైదరాబాద్ ... SA ... 4. ... MSTC ... (Pre-Bid EMD) ... 5. ... రూ.50,00,000/- ... TDS @1% ... 1% TDS ... TDS ... 6. ... (a)"http://www.sbi.co.in" (b) https://ibapi.in లో ... 7. SARFAESI [illegible]

తేది: 23-08-2023, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్, SBI, SARB-1, కోఠి, హైదరాబాద్

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.



పి.చంద్రశేఖర్ (A.C.O) : 8074606274